## పాఠము – 36

# ప్రదర్శనా బుద్ధితో చేయు సత్కార్యాలు షిర్కే

ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ఉపదేశించెను:

قُلْ إِنَّمَآ أَنَا۠ بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰٓ إِلَىَّ أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ

**"(ప్రవక్తా!) చెప్పుము. నేను మీలాంటి ఒక మానవుణ్ణే. నాకు 'వహి' ద్వారా ఈ విధముగా తెలుపబడినది. మీ దైవం కేవలం ఒకే దేవుడు."** ***(18:110)***

హదీసే ఖుద్సీలో హజరత్ అబూ హురైర (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: ఎవరినైతే నాకు భాగస్వాములుగా చేస్తున్నారో నేను ఆ భాగస్వాములందరి నిరపేక్షాపరుణ్ణి. ఎవరైతే ఏదైనా కార్యము చేస్తూ అందులో మరెవరినైనా భాగస్వామిగా చేర్చితే నేను అతనిని, నాకు ఎవరినైతే భాగస్వామిగా నియమించాడో అతనికి ఆ కార్యాన్ని వదలి వేస్తాను (నాకు ఎటువంటి సంబంధము లేదు).

హజరత్ అబూ సయీద్ ఖుద్రి (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రంబోధించెను: ''నేను మీకు మసీహుద్దజ్జాల్ పీడ కంటే ఎక్కువ పీడ కలిగించే విషయము తెలుపనా?'' తప్పక తెలుపండి ప్రవక్తా అని అనుచరులు జవాబు పలికారు, అప్పుడు ప్రవక్త (సఅసం) ఈ విధముగా పలికెను: 'షిర్కె ఖఫీ'. ఎవరైనా నమాజు చదువు చున్నప్పుడు తమ నమాజును ఇతరులకు చూపుటకు మంచిగా ఆచరించుట.

## దీనిలో 6 ప్రకరణములు కలవు

1. వాక్యము (18:110) భావము (అల్లాహ్‌ను కలియుటకు సత్కార్య ములు చేయవలెను. అల్లాహ్‌కు సాటిగాని, భాగస్వాములనుగాని కల్పించి ఉండకూడదు అని) తెలుపబడెను.

2. సత్కార్యములు అల్లాహ్‌తోపాటు ఇతరుల కొరకు కొంచెం చేసినా, అది స్వీకరించబడదు.

3. ఏదైనా కార్యములో అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించుటతో అది నిరాకరించబడుటకు కారణము అల్లాహ్ ఈ కార్యమును అసలు అంగీకరించడు.

4. అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించబడిన కార్యములు నిరాకరించ బడుటకు వేరొక కారణము, అల్లాహ్ వారు కల్పించిన భాగస్వాముల బలహీనతలకు అతీతుడు.

5. ప్రవక్త, అనుచరుల విషయములో "ప్రజలకు చూపుటకు చేయు సత్కార్యముల" గురించి కలత చెందెడివారు.

6. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రదర్శనాబుద్ధితో చేయు సత్కార్యముల గురించి ఈ విధముగా తెలిపెను. ఒక వ్యక్తి నమాజును అల్లాహ్ కొరకు ఆచరిస్తూ ఎవరైనా చూస్తుంటే, నమాజును బాగా ఆచరించిన ఎడల అది 'రియాకారి' ప్రదర్శన అగును.